క్లుప్తంగా

16న టీటీడీ స్థానిక ఆలయాల్లో రథసప్తమి

తిరుపతి(అలిపిరి): టీటీడీ స్థానికాలయాల్లో ఫిబ్రవరి 16న శుక్రవారం రథసప్తమి పర్వదినాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ గోవింద రాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామాలయం, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం తదితర ఆలయాల్లో రథసప్తమి పర్వదినం నిర్వహిస్తారు. ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు సూర్యజయంతిని పురస్కరించుకొని టీటీడీ స్థానిక ఆలయాల్లో రథసప్తమి ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఆరోజు ఉదయం భానుని తొలి కిరణాలు సూర్యప్రభ వాహనంపై కొలువైన స్వామివారి నుదుటన, నాభి, పాదకమలాలపై ప్రసరించే అద్భుత దృశ్యాన్ని తిలకించడానికి భక్తులు ఎదురు చూస్తుంటారు. చంద్రగిరిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో ఉదయం 8 గంటలకు తిరుచ్చిపై స్వామివారి వీధి ఉత్సవం నిర్వహించనున్నారు.

ఎస్వీ శిల్ప కళాశాలలో సరస్వతి పూజ



ఎస్వీ శిల్ప కళాశాలలో సరస్వతి పూజ

తిరుపతి(అలిపిరి): టీటీడీ ఆధ్వర్యంలోని తిరుపతి శ్రీవెంకటేశ్వర శిల్ప కళాశాలలో బుధవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. కళాశాల ఆవరణలోని శ్రీజ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారికి నివేదన, మహా మంగళహారతి సమర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎలెన్ ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీఫణి

తిరుపతి ఎడ్యుకేషన్: జేఈఈ మెయిన్స్ తొలి విడత ఫలితాల్లో తిరుపతిలోని ఎలెన్ కెరియర్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ ఫలితాల్లో కొండూరు శశిధర్ 99.99 పర్సంటైల్ స్కోరు, ఎస్.దీక్షిత 99.82, సూరజ్ ఎస్.కామత్ 99.77, పాలపర్తి దినేష్ 99.32 పర్సంటైల్ స్కోరు సాధించినట్లు ఆ సంస్థ హెడ్ డాక్టర్ దెందుకూరి శ్రీఫణి తెలిపారు. ఈ పరీక్షకు హాజరైన 184 మంది విద్యార్థుల్లో 78 మందికిపైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

నేడు క్షత్రియ భవన నిర్మాణానికి భూమిపూజ



మాట్లాడుతున్న సూరప్ప శివరామరాజు

తిరుపతి కల్చరల్: క్షత్రియ సామాజిక వర్గ ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే రీతిలో తిరుపతి–బెంగళూరు హైవే సమీపంలోని తూకివాకం బ్రిడ్జి వద్ద నిర్మించనున్న క్షత్రియ భవనానికి గురువారం భూమి పూజ నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు సూరప్ప శివరామరాజు, రాష్ట్ర అధ్యక్షుడు బలరామరాజు తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. క్షత్రియ సామాజిక వర్గ ప్రజలు తిరుమల సందర్శనార్థం విచ్చేసినప్పుడు, విశేష కార్యక్రమాలు నిర్వహణతోపాటు నిరుద్యోగ యువతలో మరింత నైపుణ్య స్కిల్స్ పెంచేదిశగా అన్ని హంగులతో క్షత్రియ భవనం నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం ప్రతినిధులు నాగేశ్వరరావు రాజు, వెంకటరాజు, శేఖర్‌రాజు, సుకుమార్ రాజు పాల్గొన్నారు.

అభివృద్ధే మా అజెండా



అభినయ్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు



హాజరైన వర్సిటీ బోధన సిబ్బంది, ఉద్యోగులు

- ఆశీర్వదించండి... మరింత అభివృద్ధి చేసి చూపిస్తా
- తిరుపతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతా...
- వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి సమన్వయ కర్త భూమన అభినయ్‌రెడ్డి



ఇందిరా నగర్ ప్రాంతంలో ఆత్మీయ సమావేశానికి హాజరైన మహిళలు

తిరుపతి సిటీ: తిరుపతి అభివృద్ధే తన అజెండాగా పనిచేస్తున్నానని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ సీపీకి అండగా నిలిచి ఆశీర్వదించాలని ఆ పార్టీ తిరుపతి సమన్వయకర్త, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి విన్నవించారు. బుధవారం స్థానిక ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎస్వీయూ బోధన, అకడమిక్ కన్సల్టెంట్ ఉద్యోగ సంఘాలు ఏర్పాటు చేసి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ గత తిరుపతికి ప్రస్తుతం ఉన్న నగరానికి తేడాని గమనించాలని, తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను పూర్తి స్థాయిలో కట్టడి చేశామని, ఫ్రీలెఫ్ట్‌లు, మాస్టర్ ప్లాన్‌రోడ్లు, కనెక్టివిటీ రోడ్ల ఏర్పాటుతో నగరం రూపు రేఖలు చాలా వరకు మారాయన్నారు. నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. కులమతాలకు అతీతంగా తిరుపతిని అభివృద్ధి చేశామని ఇందులో టీచింగ్, నాన్ టీచింగ్, ప్రభుత్వ, టీటీడీ ఉద్యోగుల సేవలు మరువలేనివని తెలిపారు. గతంలోని పాలకుల తరహాలో స్వార్థ రాజకీయాలకు తాము దూరంగా ఉంటామన్నారు. ప్రజలు, ఉద్యోగులు ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే అమలుకు నోచుకోని హామీలను విశ్వసించరాదని కోరారు. యూనివర్సిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 110జీవో అమలు, అకడమిక్ కన్సల్టెంట్ల హోదా మార్పు తదితర విషయాలపై అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తమ వంతుగా పూర్తి సహాయసహకారాలు అందించి అండగా ఉంటే తిరుపతిని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో 23వ డివిజన్ కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, కొల్లి రఘురామిరెడ్డి, ప్రొఫెసర్ రెడ్డి భాస్కర్‌రెడ్డి, అకడమిక్ కన్సల్టెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కిషోర్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఐఎస్ కిషోర్, ఉమామహేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కవిత, పెద్ద సంఖ్యలో ఎస్వీయూ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శ నగరంగా తిరుపతి

తిరుపతి మంగళం: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రాన్ని దేశానికే ఆదర్శనగరంగా తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి నగరంలోని చేపల మార్కెట్, ఇందిరా నగర్ ప్రాంతాల్లో బుధవారం స్థానిక ప్రజలు నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. తిరుపతి నగరంలో రోడ్లు విస్తరణ, అందులో కొర్లగుంట, గ్రూప్ థియేటర్స్ నుంచి గంగమ్మ ఆలయానికి వచ్చే మార్గం విస్తరణ పనులు చరిత్రలో నిలిచిపోయేలా చేశామన్నారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోక అవస్థలు పడుతున్న 22ఎను రద్దు చేయించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టామన్నారు. వైఎస్ఆర్ సీపీని గెలిపిస్తే ఐదేళ్లల్లో తిరుపతిని మరింతగా అభివృద్ధి చేసి చూపుతామని హామీ ఇచ్చారు.

టీటీడీ చైర్మన్ భూమనకు సత్కారం



టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని సత్కరించిన శీనురాయల్ తదితరులు

తిరుపతి మంగళం: తిరుపతి బైరాగిపట్టెడ సమీపంలోని ఈఎస్ఐ ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడిగా నియమితులైన శీనురాయల్ బుధవారం పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. తనకు ఈ పదవి కల్పించిన భూమన కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటానని శీనురాయల్ తెలిపారు. అనంతరం శీనురాయల్‌ను భూమన కరుణాకరరెడ్డి అభినందించారు.

తుడా ఇన్‌చార్జి వీసీగా వెంకటనారాయణ



తిరుపతి తుడా: తుడా సెక్రటరీ వెంకటనారాయణ ఇన్‌చార్జి వైస్ చైర్మన్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు బుధవారం ఆయన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తుడా వీసీ హరికృష్ణ టీటీడీకి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో వీసీ పోస్టు ఖాళీ అవ్వడంతో అక్కడే సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న వెంకటనారాయణకు ఇన్‌చార్జి వీసీ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆయనను అభినందించారు.

కూడలిలో పనులు పూర్తి చేయాలి



పనులను పూర్తి చేయాలని కార్పొరేషన్ అధికారులకు ఆదేశిస్తున్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి మంగళం: లీలామహల్ సర్కిల్లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు కూడలిలో పనులను త్వరగా పూర్తి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని కార్పొరేషన్ అధికారులకు డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ సూచించారు. ఈ నెల 16వ తేదీ శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా బుధవారం శ్రీకృష్ణదేవరాయలు కూడలిని పరిశీలించారు. విగ్రహం చుట్టూ సుందరీకరణ పనులను త్వరగతిన పూర్తి చేయడంపై అధికారులతో చర్చించారు. బలిజల ఆశాజ్యోతి శ్రీకృష్ణదేవరాయుల ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని డిప్యూటీ మేయర్ కోరారు. తిరుపతి నగరంలోని అనేక కూడళ్లను సుందరీకరించిన ఏర్పాటు చేసిన మహానుభావుడు, టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి బలిజలంతా రుణపడి ఉంటామన్నారు. 16వ తేదీ శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటి ఇంజనీర్ సంజీవ్‌కుమార్, బలిజ సంఘం నేతలు బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్, నందగోపాల్, దూది శివ, ముద్రప్రసాద్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల పరిశీలన



ప్రాథమిక పాఠశాలను పరిశీలిస్తున్న రాష్ట్ర బృందం సభ్యులు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి జిల్లాలో 40 మోడల్ ఫౌండేషన్ స్కూళ్ల ఎంపిక చేసేందుకు ఇద్దరు సభ్యులతో కూడిన రాష్ట్ర బృందం జిల్లాలో పర్యటించింది. ఇందులో భాగంగా అర్బన్ పరిధిలో ఒక మోడల్ ఫౌండేషన్ స్కూల్ ఎంపిక చేయాల్సి ఉండడంతో బుధవారం ఆ బృందం తిరుపతిలో పర్యటించింది. ఎస్టీవీ నగర్, ఎమ్మార్‌పల్లి, గంగమ్మ గుడి వీధిలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో తరగతి గదుల లభ్యత, ఫర్నిచర్ సౌకర్యాలు, ఉపాధ్యాయుల పనితనం, విద్యార్థుల ప్రతిస్పందనలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ స్టేట్ కన్సల్టెంట్ బాలకృష్ణ, ప్రథమ్ ప్రాజెక్టు అసోసియేట్ గీత, డీఈఓ డాక్టర్ వి.శేఖర్, సమగ్ర శిక్ష జిల్లా విద్యా విషయక పర్యవేక్షణాధికారి శివ శంకరయ్య, తిరుపతి అర్బన్ సీడీపీఓ సుధారాణి, ఎంఈఓ బాలాజీ పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటీలో పండితులకు సత్కారం



వేద పండితులను సన్మానిస్తున్న వీసీ



సరస్వతి పూజలో పాల్గొన్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

తిరుపతి సిటీ: ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ పరిపాలన భవనంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి పూజ నిర్వహించి వేద పండితులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో సరస్వతి దేవిని ఆరాధించి చక్కని విద్య, జ్ఞానాన్ని పొందాలని ఆకాంక్షించారు. సరస్వతీ రూపాలైన వేద శాస్త్ర ఆగమ పండితులను సన్మానించడం మన కర్తవ్యమని తెలిపారు. ఈ సందర్భంగా సరస్వతీ పూజలో పాల్గొన్న వేద పండితులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేద శాస్త్ర పండితులు ఏఎస్ గోవిందరాజ దీక్షితులు, బ్రహ్మశ్రీ కూచిభొట్ల సీతారామాంజనేయ అవధాని, రిజిస్ట్రార్ ఆచార్య ఆర్‌జీ త్రిపాఠి, డీన్ గోళి సుబ్రమణ్య శర్మ, ఆర్‌వీ సత్యనారాయణాచార్యులు, డాక్టర్ సుబ్రమణ్య బిడే, ప్రొఫెసర్ టి.బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్‌లో ఘనంగా వసంత పంచమి

తిరుపతి సిటీ: ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా ప్రతి విద్యార్థి సరస్వతి దేవిని ఆరాధించి ఆమె కృపకు పాత్రులు కావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు సరస్వతీ పూజ ప్రతి ఏడాది విద్యార్థులు కొనసాగించాలని సూచించారు. ప్రొఫెసర్ కె.కోటేశ్వరయ్య, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయాల కోసం ఆలయాలను వాడుకోవద్దు



మాట్లాడుతున్న గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్

తిరుపతి కల్చరల్: స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ నేతలు ఆలయాలను వాడుకుంటూ పవిత్రతను భ్రష్టు పట్టించే విధానాన్ని మానుకోవాలని నగర గ్రూపు ఆలయాల చైర్మన్లు హితవు పలికారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, వేశాలమ్మ ఆలయ చైర్మన్ కొత్తపల్లి విజయ్‌కుమార్, అంకాళమ్మ ఆలయ చైర్మన్ ఎస్.లక్ష్మయ్య, శ్రీతాళ్లపాక పెద్ద సంగమ్మ ఆలయ చైర్మన్ సద్దా బాబుయాదవ్ పాల్గొని మాట్లాడారు. వందేళ్ల చరిత్ర కలిగిన తిరుపతి నగర పరిధిలోని ఆలయాలు శిథిలావస్థకు చేరుతుండడాన్ని గుర్తించిన ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి రాతి కట్టడాలతో ఆలయ పునర్నిర్మాణాలు చేయిస్తూ భావితరాలకు ఈ ఆలయాల సంపదను అందించడానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. దీన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్ష టీడీపీ నేతలు విమర్శలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలకు పాల్పడడం దుర్మారమన్నారు. మూడేళ్ల కొకసారి ఆడిట్ చేస్తాన్న విషయం కూడా తెలియని గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఆర్‌సీ మునికృష్ణ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎంతో మంది కాళ్లు పట్టుకుని కార్పొరేటర్‌గా ఆర్‌సీ మునికృష్ణ ఎన్నికయ్యారన్న విషయం గుర్తుంచుకోవాలని, వాస్తవాలను విస్మరించి అవాస్తవాలతో విమర్శలు చేస్తూ మభ్యపెట్టడం హితవు పలికారు. గంగమ్మ ఆలయ కమిటీ సభ్యుడు వెంకటేశ్వరరావు, కుమార్, జయప్రకాష్, శారదమ్మ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు



ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు

తిరుపతి అర్బన్: రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లో ముగింపు సభ నిర్వహించారు. ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులను సత్కరించారు. డీపీటీవో చెంగల్‌రెడ్డి, డీఎస్పీ నరసప్ప, ఆర్టీవో ఆదినారాయణరెడ్డి, డీసీటీఎం భాస్కర్, డీఈ నరసింహులు పాల్గొన్నారు.

సంజీవయ్య సేవలు ఆదర్శనీయం



దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: దామోదరం సంజీవయ్య సేవలు అందరికి ఆదర్శనీయమని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. దామోదరం సంజీవయ్య జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా జిల్లా స్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డీఆర్‌ఓ పెంచల కిషోర్, సాంఘిక సంక్షేమ అధికారి చెన్నయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పుల్వామా అమరులకు ఘననివాళి







వీర సైనికులకు నివాళులర్పిస్తున్న వీసీ, అధ్యాపకులు, పుల్వామా అమరులకు నివాళులర్పిస్తున్న జేసీఐ ప్రతినిధులు, నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని భరతమాత విగ్రహం వద్ద బుధవారం పుల్వామాలో దేశ సైనికులపై శత్రువులు జరిపిన దాడిలో వీర మరణం పొందిన సైనికులకు వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. దేశం కోసం పోరాడిన వీర సైనికులను స్మరించుకోవడం ప్రతి భారతీయుని కర్తవ్యమని తెలిపారు. ఈ సందర్భంగా 2 నిమిషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. రిజిస్ట్రార్ రమాశ్రీ, అధ్యాపకులు కే ఎస్ సతీష్, బలిచక్రవర్తి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

జేసీఐ ఆధ్వర్యంలో..

తిరుపతి కల్చరల్: దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన 40 మంది వీరజవాన్లకు జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో కపిల తీర్థం సమీపంలోనున్న అమర జవాన్ స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి బుధవారం ఘన నివాళులర్పించారు. జేసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, హెచ్‌వీపీ ఆనందరెడ్డి, ప్రతినిధులు చంద్రారెడ్డి, వెంకట నాగముని నాయుడు, జేసీఐ అధ్యక్షుడు టీవై.చైతన్యతేజ్, జోన్ డైరెక్టర్ డాక్టర్ నూరీ పర్వీన్, గుణశేఖర్, దిలీప్, శంకరయ్య, సయ్యద్ సుముమయ్య, తహసీనా, నరేంద్ర, స్వాతి పాల్గొన్నారు.

అమర జవాన్లకు ఘన నివాళి

పుల్వామా ఘటనలో వీరమరణం పొందిన అమర జవాన్లకు ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ విసడమ్ క్లబ్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుధవారం తిలక్ రోడ్డులోని సిటీ ఐబీటీ అండ్ నీట్ అకాడమీలో రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఇంపాక్ట్ విసడమ్ క్లబ్ అధ్యక్షురాలు తహసున్నీసా బేగం, అకాడమీ డైరెక్టర్ వీరశేఖర్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

తిరుపతి గాంధీరోడ్ బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి కపిలతీర్థం సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద పుల్వామా అమర వీరులకు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకులు ప్రభాకర్ నాయుడు, మల్లకుప్పం శేఖర్, సుబ్రహ్మణ్యం యాదవ్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, డీఎంకే గణేష్, చంద్రారెడ్డి, రాజారెడ్డి, పూర్ణ పాల్గొన్నారు.

అన్నదాతకు ఉపయోగకరం రైతు బజారు



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి



తొలిసారి కూరగాయలు కొనుగోలు చేస్తూ..

- రైతులకు గిట్టుబాటు ధర... వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు
- రూ.45 లక్షలతో 72 దుకాణాలు ఏర్పాటు
- చంద్రగిరి నియోజకవర్గంలోనే తొలి రైతు బజారు
- ప్రారంభించిన తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్: రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు నేరుగా విక్రయించేందుకు రైతు బజార్లు అన్నదాతలకు మేలు చేస్తాయని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుచానూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో రూ.45 లక్షలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ×తిరుచానూరు రైతు బజారు×ను ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. ముందుగా మోహిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. శిలాఫలకం ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దుకాణాలను ప్రారంభించారు. దుకాణదారుల నుంచి కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సూచనల మేరకు రైతులు, వినియోగదారుల కోసం రైతు బజారు నిర్మాణానికై చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దాదాపు ఎకరా స్థలంలో రైతు బజారు ఏర్పాటు అభినందనీయమని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా రైతు బజారు నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. తిరుచానూరు రైతు బజారు మోడల్‌గా నియోజకవర్గంలో మరిన్ని రైతు బజార్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మార్కెట్ యార్డులో ప్రారంభించిన రైతు బజారు తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాలకు చెందిన రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రైతు బజారు ఏర్పాటుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గణపతి నాయుడు చేసిన కృషిని కొనియాడారు. నియోజకవర్గ ప్రజల కోసం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి పద్మావతిపురం మాజీ సర్పంచ్ గణపతినాయుడు, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, జానకిరామ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

తుడా ఇన్‌చార్జి వీసీగా వెంకటనారాయణ



తిరుపతి తుడా: తుడా సెక్రటరీ వెంకటనారాయణ ఇన్‌చార్జి వైస్ చైర్మన్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు బుధవారం ఆయన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తుడా వీసీ హరికృష్ణ టీటీడీకి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో వీసీ పోస్టు ఖాళీ అవ్వడంతో అక్కడే సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న వెంకటనారాయణకు ఇన్‌చార్జి వీసీ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆయనను అభినందించారు.

16న టీటీడీ స్థానిక ఆలయాల్లో రథసప్తమి

తిరుపతి(అలిపిరి): టీటీడీ స్థానికాలయాల్లో ఫిబ్రవరి 16న శుక్రవారం రథసప్తమి పర్వదినాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ గోవింద రాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామాలయం, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం తదితర ఆలయాల్లో రథసప్తమి పర్వదినం నిర్వహిస్తారు. ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు సూర్య జయంతిని పురస్కరించుకొని టీటీడీ స్థానిక ఆలయాల్లో రథసప్తమి ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఆరోజు ఉదయం భానుని తొలికిరణాలు సూర్యప్రభ వాహనంపై కొలువైన స్వామివారి నుదుటన, నాభి, పాదకమలాలపై ప్రసరించే అద్భుత దృశ్యాన్ని తిలకించడానికి భక్తులు ఎదురు చూస్తుంటారు. చంద్రగిరిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో ఉదయం 8 గంటలకు తిరుచ్చిపై స్వామివారి వీధి ఉత్సవం నిర్వహించనున్నారు.

మళ్లీ ఏనుగుల అలజడి



సంచరిస్తున్న ఏనుగులు

పాకాల: శివారు ప్రాంతాల్లో ఏనుగుల అలజడితో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. బుధవారం ఉదయం నుంచి మండలంలోని కాకర్లవారిపల్లి సమీప ప్రాంతాల్లో ఉన్న మామిడి తోటల్లో ఏనుగుల గుంపు సంచరిస్తోందని, అటువైపు వెళ్లడానికి కూడా భయపడుతున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. మంగళవారం రాత్రి ఐరాల మండలం చుక్కావారిపల్లి పరిసర ప్రాంతాల్లో సంచరించిన ఏనుగుల గుంపు ప్రస్తుతం పాకాల మండల పరిసర ప్రాంతాల్లో మకాం వేశాయి. సంబంధిత అధికారులు స్పందించి ఏనుగుల గుంపును తరిమి ఎలాంటి నష్టం జరగకుండా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

తక్షణమే ఐఆర్ మంజూరు చేయాలి



డీటీ అమృతకు వినతి పత్రాన్ని అందజేస్తున్న జేఏసీ నాయకులు

చంద్రగిరి: 12వ పీఆర్‌సీ అమలు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో తక్షణమే 30శాతం ఐఆర్‌ను ప్రభుత్వం మంజూరు చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం వారు నల్లబ్యాడ్జీలను ధరించి రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీటీ అమృతకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలు విడుదల చేయాలని, సీపీఎస్ డీఏలో 90శాతం నగదు రూపంలో చెల్లించాలని కోరారు. 2004కు ముందు నోటిఫై అయ్యి నియామకమైన ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పద్ధతిలో పెన్షన్ స్కీము అమలు చేయాలని కోరారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

పాకాల: కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై గుంతగాదంకి సమీపంలో చోటు చేసుకుంది. బుధవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిత్తూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న కారు గుంతగాదంకి సమీపంలో రోడ్డు దాటుతున్న శ్రీనివాసులు(67)ను వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గుంతగాదంకి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



రైతు బజారులో తొలిసారి కూరగాయలు కొనుగోలు చేస్తూ..



అన్నదాతకు ఉపయోగకరం రైతు బజారు

- రైతులకు గిట్టుబాటు ధర... వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు
- రూ.45 లక్షలతో 72 దుకాణాలు ఏర్పాటు
- చంద్రగిరి నియోజకవర్గంలోనే తొలి రైతు బజారు
- ప్రారంభించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



నూతనంగా ప్రారంభమైన తిరుచానూరు రైతు బజారు

తిరుపతి రూరల్: రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు నేరుగా విక్రయించేందుకు రైతు బజార్లు అన్నదాతలకు మేలు చేస్తాయని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుచానూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో రూ.45 లక్షలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'తిరుచానూరు రైతు బజారు'ను ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. ముందుగా మోహిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. శిలాఫలకం ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దుకాణాలను ప్రారంభించారు. దుకాణదారుల నుంచి కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సూచనల మేరకు రైతులు, వినియోగదారుల కోసం రైతు బజారు నిర్మాణానికై చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దాదాపు ఎకరా స్థలంలో రైతు బజారు ఏర్పాటు అభినందనీయమని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా రైతు బజారు నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. తిరుచానూరు రైతు బజారు మోడల్‌గా నియోజకవర్గంలో మరిన్ని రైతు బజార్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మార్కెట్ యార్డులో ప్రారంభించిన రైతు బజారు తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాలకు చెందిన రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రైతు బజారు ఏర్పాటుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గణపతి నాయుడు చేసిన కృషిని కొనియాడారు. ఈ రైతు బజారును రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజల కోసం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా తిరుచానూరు రైతు బజారు ఏర్పాటుకు సంకల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పద్మావతిపురం మాజీ సర్పంచ్ గణపతినాయుడు, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, చంద్రగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి జానకిరామ్, శ్రీనివాసపురం సర్పంచ్ పద్మావతి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహి, రైతులు పాల్గొన్నారు.

శ్రీరాముడిని తాకిన సూర్యకిరణాలు



శ్రీరాములవారిపై పడుతున్న సూర్యకిరణాలు

పాకాల: దామలచెరువులో కొలువుదీరిన పురాతన శ్రీసీతా రామాంజనేయ స్వామి ఆలయంలో సూర్య కిరణాలు నేరుగా శ్రీరాములవారి మూల విరాట్ విగ్రహంపై పడుతున్నాయి. బుధవారం ఆలయంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా నెల మొత్తం సూర్యుని కిరణాలు స్వామివారి విగ్రహాన్ని తాకుతాయని, ఈ అద్భుతాన్ని చూసేందుకు స్వామివారి కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు ఆలయానికి తరలి రావాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. సూర్య కిరణాలు స్వామివారి విగ్రహంపై పడే సమయంలో సూర్యకిరణాభిషేకం సేవలు ఉంటాయని పేర్కొన్నారు. శుక్రవారం రథసప్తమి సందర్భంగా సీతారామలక్ష్మణులకు, ఆంజనేయ స్వామికి, సూర్య భగవానుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అర్చకులు పేర్కొన్నారు. ఆలయ అర్చకులు వీఎస్ కృష్ణమూర్తిస్వామి, రెడ్డెప్పరెడ్డి, రఘునాథ్, గణపతిరెడ్డి, హర్ష పాల్గొన్నారు.

ఆగని గజరాజుల దాడులు



అర్ధరాత్రి రైతుపై ఏనుగు దాడిలో విరిగిన మంచం

- పొలం వద్ద నిద్రిస్తున్న రైతుపై దాడిచేసిన ఏనుగు, ఆసుపత్రికి తరలింపు
- క్షతగాత్రుడిని పరామర్శించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



రైతు మనోహర్‌రెడ్డిని పరామర్శిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: పంట పొలాలపై ఏనుగుల దాడులు పరిపాటిగా మారాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఏనుగుల గుంపులు పంటలను ధ్వంసం చేస్తూనే ఉన్నాయి. ఏనుగుల గుంపులను తరలిమికొట్టేందుకు అటవీ అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా.. ఫలితం మాత్రం శూన్యంగా మారింది. తాజాగా పంటపొలాల వద్ద నిద్రిస్తున్న రైతుపై ఏనుగు దాడికి పాల్పడడంతో రైతు గాయాల పాలయ్యాడు. వివరాలిలా ఉన్నాయి... మండల పరిధిలోని యల్లంపల్లి అటవీ ప్రాంత సమీపంలోని పంటపొలాలపై పదిరోజులుగా ఏనుగుల గుంపులు దాడులకు పాల్పడుతున్నాయి. ఏనుగుల గుంపును దారి మళ్లించేందుకు గ్రామస్తులతో కలసి అటవీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో యల్లంపల్లికి చెందిన మనోహర్‌రెడ్డి పంట పొలాల వద్ద నిద్రిస్తున్నాడు. ఇంతలో ఏనుగుల గుంపులో నుంచి ఓ ఏనుగు నిద్రిస్తున్న మనోహర్‌రెడ్డిపై తొండంతో దాడి చేసింది. ఒక్కసారిగా రైతు కేకలు వేయడంతో ఏనుగు పంటపొలాల వైపు దూసుకెళ్లింది. ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు, అటవీ అధికారులు గాయపడిన రైతును తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలను నిర్వహించిన అధికారులు కుడి చెయ్యి భుజం వద్ద ఎముక విరిగినట్లు గుర్తించి, వైద్య సేవలందించారు.

క్షతగాత్రుడికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శ

ఏనుగు దాడిలో గాయపడిన రైతు మనోహర్‌రెడ్డిని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. స్థానిక నేతలతో కలసి యల్లంపల్లిలోని రైతు ఇంటికి చేరుకున్నాడు. దాడి జరిగిన తీరును తెలుసుకుని, రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశాడు. తామంతా అండగా ఉంటామని, అధైర్య పడకండంటూ రైతు మనోహర్ రెడ్డికి ధైర్యం చెప్పారు. అక్కడ నుంచి ఏనుగుల దాడిలో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. ఏనుగులు రాకుండా అటవీ అధికారులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులందరూ ఐక్యంగా సమావేశమై, ఏనుగుల గుంపులు రాకుండా ఏ విధంగా శాశ్వత పరిష్కారం కావాలో తన దృష్టికి తీసుకొస్తే, వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ రాగిణి సాగర్, ఎంపీటీసీ రాజయ్య, నాయకులు మస్తాన్, మదన్‌మోహన్ రెడ్డి, చేగు ప్రశాంత్ గుప్తా, ఆర్ఎస్ మస్తాన్, ఎర్రయ్య, వెంకటరెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



నెరబైలులో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న చెవిరెడ్డి మంజుల

- చెవిరెడ్డి మంజుల

భాకరాపేట: ప్రజా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెవిరెడ్డి మంజుల అన్నారు. ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీ పల్లెబాట కార్యక్రమం బుధవారం సాగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఆమె జగనన్న ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే పంచాయతీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరించారు. అలాగే చెవిరెడ్డి కుటుంబం పండుగలకు ప్రతి కుటుంబానికి తమ వంతుగా బహుమతులు అందిస్తుందన్నారు. రాజకీయాలు, కుల, మతాలు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందరికి అండగా ఉంటున్నారని తెలిపారు. ఈ ఆమె మాట్లాడుతూ జగనన్న సీఎం కావాలి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలి అప్పుడే మనం తిరిగి సంక్షేమాన్ని, అభివృద్ధిని చూడగలమన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, జడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ దేవేంద్ర, తలకోన బోర్డు మెంబర్ జయంత్, పార్టీ నాయకులు రాంబాబు, రామచంద్రారెడ్డి, సహదేవరెడ్డి, వెంకటసిద్ధులు, బాలాజీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య సేవలు ఆదర్శనీయం



దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: దామోదరం సంజీవయ్య సేవలు అందరికి ఆదర్శనీయమని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. దామోదరం సంజీవయ్య జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా జిల్లా స్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డీఆర్‌ఓ పెంచల కిషోర్, సాంఘిక సంక్షేమ అధికారి చెన్నయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కమ్మకండ్రిగ పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ గది



ఆర్‌ఓ ప్లాంటు గదిని ప్రారంభిస్తున్న వేణుగోపాల్ నాయుడు

రామచంద్రాపురం: మండలంలోని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంటు గదిని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్మకండ్రిగ ఉప సర్పంచి వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఆర్‌ఓ ప్లాంటు గదిని తన తల్లి మాజీ సర్పంచి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం నిర్మించినట్లు చెప్పారు. ఈ గది నిర్మాణానికి రూ.4 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచి కావ్య, పారిశ్రామికవేత్త లంబోధర నాయుడు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బాలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్‌లో వసంత పంచమి

తిరుపతి సిటీ: ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా ప్రతి విద్యార్థి సరస్వతి దేవిని ఆరాధించి ఆమె కృపకు పాత్రులు కావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు సరస్వతీ పూజ ప్రతి ఏడాది విద్యార్థులు కొనసాగించాలని సూచించారు. ప్రొఫెసర్ కె.కోటేశ్వరయ్య, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను బుధవారం ఆ పార్టీ నాయకులు అందజేశారు. మండలంలోని పనపాకం పంచాయతీ బోడిగుట్టవారిపల్లి కల్పన, భార్గవ రెడ్డిలకు వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ వెంకటరత్నం నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పంపించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, ముహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన కానుకను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు డాక్టర్ రెడ్డప్ప, నాగభూషణం, వలంటీర్ గిరి పాల్గొన్నారు.



బోడిగుట్టవారిపల్లిలో ఎమ్మెల్యే వివాహ కానుకను అందజేస్తున్న నాయకులు

పాకాలలో...

పాకాల: నూతన వధూవరులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి పెళ్లి కానుకను అందజేశారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకుల చేతుల మీదుగా ఈ కానుకను అందజేశారు. మండలంలోని దామలచెరువు పంచాయతీ ఆజాద్‌నగర్‌లో ఒక్కటి కాబోయే వధూవరులు పి.గఫూరుల్లా, కె.అనుష, అలాగే పి.సనావుల్లా, ఓ.నదియాలకు జంటలకు ఎమ్మెల్యే పెళ్లికానుకలను నాయకులు అందజేశారు. ఎంపీటీసీ గౌతమి, ఉపసర్పంచ్ ఇమ్రాన్, నాయకులు వైస్ సర్పంచ్ ఇమ్రాన్, ఖాజా మస్తాన్, వినాయక, మహ్మద్, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.





పాకాలలో పెళ్లి కానుకను అందజేస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



స్వచ్ఛపక్వాడ చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న ఎన్ఏఆర్ఎల్ అధికారులు

పాకాల: గాదంకి పంచాయతీలో ఉన్న ఎన్ఏఆర్ఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్, ఎన్ఏఆర్ఎల్‌లో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు స్వచ్ఛత–అందరి వ్యాపారం అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఎన్ఏఆర్ఎల్ ఉద్యోగులు, విద్యార్థుల కోసం స్వచ్ఛతా నేపథ్యంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఎన్ఏఆర్ఎల్ అధికారులు స్థానిక ఎంపీపీ పాఠశాలలు, జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి స్వచ్ఛ పక్వాడ ప్రాముఖ్యతపై విద్యా పరమైన ప్రసంగాలతో అవగాహన కల్పించారు. చుట్టు పక్కల గ్రామాల్లోని విద్యార్థులకు జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఎన్ఏఆర్ఎల్ క్యాంపస్‌లో, సమీపంలో గ్రామాలు గాదంకి, గుంతగాదంకి, నేంద్రగుంట, గుడివారిపల్లిలో ఉద్యోగులు, రీసర్చ్‌స్కాలర్స్‌తో ప్లాస్టిక్ డ్రై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఏఆర్ఎల్ అధికారులు సీనియర్ ఇంజనీర్ డాక్టర్ ఎం.దుర్గారావు, అడ్మిన్ ఆధికారి ఎం.రేవతి, సీనియర్ ఇంజినీర్ ఎస్‌డీ ఎం.నాగరాజ, సీనియర్ ఇంజనీర్ ఎస్‌డీ సి.యశ్వంత్, సీనియర్ ఇంజనీర్ ఎస్‌డీ హరీష్‌వర్మ, అసిస్టెంట్ డైరెక్టర్ డీఎల్ ఎం.శ్రీనివాసగుప్తా తదితరులు పాల్గొన్నారు.